## ఖమ్మం మార్కెట్ పాలకమండలికి ఘన సన్మానం...



4

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 28 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి...

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి
- ఖమ్మంలోని 15వ డివిజన్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన మిగతా 2లో..



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

- కక్షపూరిత దాడులు సిగ్గుచేటు....
- బీఆర్ఎస్ కార్యకర్తలపై భౌతిక దాడులు హేయమైన చర్య
- కార్యకర్తలకు న్యాయం జరిగేంత వరకూ పోరాడుతాం...
- బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్

3



## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

5



## టీటీలో అదరగొట్టారు...

- ముగిసిన లిటిల్ చాంప్స్ టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్

4



## గణతంత్ర వేడుకల్లో పెద్దినేనికి ప్రశంసాపత్రం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

భారతదేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మంలో జరిగిన వేడుకల్లో బోనకల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పెద్దినేని శ్రీనివాస రావుకు ప్రశంసాపత్రం అందజేశారు. గత 42 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ హోదాలలో పనిచేసిన పెద్దినేని శ్రీనివాసరావుకి 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, వైద్య ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గౌరవ జిల్లా కలెక్టర్ ఉత్తమ అధికారిగా ప్రశంశా పత్రం అందజేసినారు.

## ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు గ్రహీత ప్రిన్సిపల్ కృష్ణవేణికి ఘనంగా సన్మానం





**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు విద్యాభివృద్ధికి కృషి చేసినందుకు గాను ఎందుకని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోగా అవార్డు గ్రహీత ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణికి దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలో అధ్యాపక బృందం కళాశాల విద్యార్థిని విద్యార్థులు సాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ కళాశాల అధ్యాపకుల విద్యార్థుల కృషి సహకారంతోనే అవార్డు సాధించానని ఈ అవార్డు మన కళాశాలకు వచ్చినదిగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.మారుమూల దుమ్ముగూడెం కళాశాలలో విద్యార్థులు ఉన్నత స్థితికి రావటానికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. రాబోయే పరీక్షల్లో ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా ఈ 30 రోజులు జరిగే స్టడీ అవర్స్ స్లిప్ టెస్టు పరీక్షల్లో పాల్గొని ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ సూచనలను విద్యార్థులందరూ పాటించి కళాశాలకు మంచి పేరు తీసుకు రావడంతోనే నాకు వచ్చిన అవార్డు కి సార్థకత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి...

(మొదటిపేజీ తరువాయి..)



చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు. భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు. 15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు. పేద ప్రజలకు సంబంధించిన పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 40 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయం చేయని భూములకు సహాయం తొలగించాలని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అనర్హులకు పథకాలు చేరితే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అక్కడ ప్లాస్టిక్ నిషేధమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు కరుణ, కమర్తపు మురళి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో పెట్రేగిపోతున్న సిండికేట్ ఆగడాలు

- తనిఖీల పేరుతో దాడులు
- యరబొడులో నిలదీసిన గ్రామస్తులు



**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

కారేపల్లి మండలంలో సిండికేట్ ఆగడాలు పెట్రేగి పోతున్నాయి. ఎక్సైజ్, పోలీసు శాఖ చేయాల్సిన పనులను సైతం సిండికేట్ తన ప్రయివేట్ సైన్యం చేయిస్తూ గ్రామాల్లో భయాందోళలను సృష్టిస్తుంది. కారేపల్లి మండలంలోని మద్యం దుకాణాలు నుండి కాకుండా వేరే ప్రాంతాలనుంచి మద్యం తీసుకవస్తున్నారంటూ మద్యం దుకాణాల ప్రయివేటు సైన్యం కిరాణా షాపులలో తనిఖీలు, దాడులకు పాల్పడుతుంది.వారి షాప్లలో మదు ఎంత రేట్ పెంచినా కొనాలి అనడంతో సోమవారం యరబోడు ప్రాంతచంలో మద్యం సిండికేట్ మనుషులు కిరాణ షాపులలో తనిఖీలు చేస్తున్నారు.వారి వైన్ అటో ఆపి మీరు ఎవరు అని ప్రశ్నించినారు యమ్ అర్ పి రేట్ పెంచినారు తగించాలి అన పట్టించుకోకుండా వారి వైన్ కొనాలనీ ఓతిడి చేస్తుండటంతో మండల వారిని నిలదీశారు. సిండికేట్ అయి ధరలు పెంచినా తమ వద్దనే బెల్టు షాపులకు మద్యం తీసుకవెళ్ళాలని డిమాండ్ చేయటం ఏమిటని ప్రశ్నించారు. మద్యం నియంత్రించాల్సిన ఎక్సైజ్, పోలీసు పనులను మీరే చేస్తానని నిలదీశారు. మీపై పోలీసులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న మద్యం యాజమానులు బుజ్జగింపు చర్యలు చేపట్టారు. మరో సారి ఇలాంటి చర్యలు చేయమంటూ సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. అయినా గ్రామస్తులు ససేమిరా అంటూ మీమందు మా ఉరిలో అమవందు అని వారిని నిలదీశారు గ్రామస్తులు రేట్ తగించకపోతే మకు తకువ రేట్ వచే వైన్ షాప్ లో తేచుకుంటాం అని చెపినారు.

**మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి**

సిండికేట్‌గా ఏర్పడి అధిక ధరలకు మద్యం విక్రయించటంతో పాటు గ్రామాలలో కిరాణాషాపులపై దాడులకు తెగబడుతున్న మద్యం షాపు యాజమానులపై చర్యలు తీసుకోవాలని పజలు డిమాండ్ చేశారు. కిరాణాషాపులపై మద్యం వ్యాపారులు దాడు చేయటంపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..

- కక్షపూరిత దాడులు సిగ్గుచేటు....
- బీఆర్ఎస్ కార్యకర్తలపై భౌతిక దాడులు హేయమైన చర్య
- కార్యకర్తలకు న్యాయం జరిగేంత వరకూ పోరాడుతాం...
- బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్






**అశ్వారావుపేట, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రజాస్వామ్య దేశంలో రాజకీయంగా కక్షపూరిత దాడులు హేయమైన చర్య అని బిఆర్ఎస్ కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడటం సిగ్గుచేటు అని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అన్నారు. అశ్వారావుపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై జరిగిన దాడిని ఖండించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా బాధితుల ను పరామర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 4 పథకాలను అమలు చేయడానికి నిన్న ఏర్పాటు చేసిన సభ లో బెండలపాడు గ్రామం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోడెం రవి పై కాంగ్రెస్ పార్టీ వారు దాడి చేయగా, తన తలకు బలమైన గాయం కాగా ఖమ్మం కార్తీక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో రవి ని చేర్పించారు. ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, కొడెం రవిని తన కుటుంబ సభ్యులను హాస్పిటల్ నందు పరామర్శించారు, బిఆర్ఎస్ పార్టీ తరపున రవి పై జరిగిన దాడికి, న్యాయం జరిగేవరకు పోరాడతామని హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో నిన్న జరిగిన ప్రభుత్వ సభ నందు, ఇటువంటి దాడి జరగటం చాలా సిగ్గుచేటు, కాంగ్రెస్ గుండాల దుశ్చర్యను బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుంది, ఈ దాడి చేయుటలో ఉన్న ప్రతి ఒక్కరి పై శిక్ష పడేలా మేము చూస్తాం, అలానే కోడెం రవికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది, అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మేడ మోహన్ రావు, తదితర అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగం లక్ష్మణ్, కొట్టె వెంకటేశ్వర్లుకు ప్రశంసాపత్రాలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర నియోజకవర్గంలోని మహిళల జీవనోపాదుల పెంపుదల, యువతకు ఉపాధికాల్పానే ధ్యేంగా ఏర్పాటు చేసిన ఆయన కలల పైలెట్ ప్రాజెక్ట్ ఐన ఇందిరా మహిళా డె యి రీ కోసం గత కొన్ని సంవత్సరాలు నిరంతరం కృషి చేస్తున్నందుకు గాను జంగం లక్ష్మణ్ రావు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఐ ఎమ్ డి) కు, ప్రశంసా పత్రాన్ని అదనపు కలెక్టర్ డా శ్రీజా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య లు సహకారంతో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేశారు. అలాగే ఎర్రుపాలెం మండలం లో పాలసీతళికరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం లో కృషి చేసిన ఏ పి ఎమ్ కొట్టె వెంకటేశ్వర్లు కి కూడా తగిన గుర్తింపునిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేసినారు. విరిద్దరూ జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

## ఎంపీ వద్దిరాజు సన్నిహితులు పోతినేనికి ఘనంగా నివాళులు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్,కుమారులు వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నిఖిల్ చంద్రలతో కలిసి సన్నిహితులు స్వర్గీయ పోతినేని మాధవరావుకు ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర ఆప్తుడు, ప్రముఖ గ్రానైట్ వ్యాపారవేత్త హరిప్రసాద్ కు మాధవరావు స్వయానా తమ్ముడు.ఈనెల 18వతేదీన మాధవరావు మృతి చెందగా, పెద్దకర్మ సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా కొండేపి మండలం వెన్నూరులో ని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న కిషన్,కుమారులు శ్రీనివాస్,నిఖిల్ చంద్ర,అల్లుళ్లు డాక్టర్ జే.ఏన్.వెంకట్,విజయ్,సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,వేం రామచంద్రారెడ్డి తదితరులతో కలిసి హాజరై మాధవరావు చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.వారు మాధవరావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.



## శుభకార్యంలో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ 15వ డివిజన్ కొత్తగూడెం కు చెందిన యాదవ సంఘం నాయకులు పల్లెబోయిన పుల్లారావు -సుజాత గార్ల కూతురు చి. కుసుమాంజలి పుష్పాలంకరణ సందర్భంగా జరిగిన వేడుకలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పుష్పాక్షితలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో హాజరైన పలువురు యాదవ సంఘం నాయకులు, యాదవులు జరిగిన చర్చలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ యాదవులకు చట్టసభలలో గాని, జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, సముచిత స్థానం కల్పించే వరకు, గొర్రెల పెంపకం దారుల సమస్యలు పరిష్కారం కొరకు గతంలో జరిగినట్లుగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని, వర్గాల కతీతంగా, పార్టీలకతీతంగా యాదవులు ఐక్యతతో సమస్యల కొరకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల వెంకటనరసయ్య పల్లెబోయిన రామ సంగం, రాములమ్మ,యరగొర్ల హనుమంతరావు, మొరిమేకల కోటయ్య,చేతుల నాగేశ్వరరావు మేకల నాగేశ్వరావు, మలీదు వెంకటేశ్వర్లు, బొల్లి కొమరయ్య,చిర్ర శంకర్, తుప్పటి రవి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, బమ్మిడి శ్రీనివాస్, బొల్లు సైదులు, పొదిలి సతీష్ దుబాకుల వెంకటేశ్వర్లు, బండారి ప్రభాకర్, సత్తి వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో కుమారుడు పేరు లేదని వ్యక్తి మృతి...



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని చెబుతూ,గ్రామసభల్లో అర్హుల జాబితా ప్రకటిస్తున్నారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో ఈనెల 23న గ్రామసభ నిర్వహించి,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అర్హుల జాబితాను వెల్లడించారు.వెల్లడించిన జాబితాలో అర్హుడైన తమ కుమారుడు పేరు రాలేదని గ్రామానికి చెందిన చాట్ల కృష్ణయ్య (62) తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. కృష్ణయ్య మృతదేహాన్ని సోమవారం సీపీఎం జిల్లా నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సిద్దినేని కోటయ్యలు సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిద్ధినేని కోటయ్య మాట్లాడారు. కృష్ణయ్య కుమారుడు రాముకు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు ప్రకటించకపోవడంతో తీవ్ర మనస్థాపన చెంది కృష్ణయ్య మృతి చెందడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన పద్ధతుల్లో సర్వే చేసి అర్హుల జాబితాను సిద్ధం చేయాలన్నారు.కృష్ణయ్య కుమారుడికి ఇల్లుతో పాటు, వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతునికి భార్య,ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కృష్ణయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం నాయకులు మడిపల్లి వెంకన్న, షేక్ రంజాన్ పాషా, మల్లెపోయిన రాజశేఖర్, పగిడిపల్లి ఉపేందర్, వెంకట్రావు, పాము ఉపేందర్, బాబు, కలపాల బద్రీ,అవిరేణి బాబీ,వంగూరి భాను తదితరులు పాల్గొన్నారు.

# టీటీలో అదరగొట్టారు...

- **ముగిసిన లిటిల్ చాంప్స్ టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్**

**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సర్దార్ పటేల్ స్టేడియంలో నందుజరుగుతున్న లిటిల్ చాంప్స్ ముగిశాయి. ముగింపు ఉత్సవ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ బాలసాని మణి గారు డాక్టర్ జంగాల గోపికృష్ణ గారు జంగాల స్రవంతి గారు ముఖ్య అతిథిగా కారేపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ్ గారు స్పర్శ హాస్పిటల్స్ డైరెక్టర్ సందీప్ పాల్గొన్నారు

ముఖ్య అతిథి శ్రీమతి విజయ్ గారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న నిగూఢమైన నైపుణ్యాన్ని వెలికి తీసే అద్భుతమైన క్రీడను మీరు నేర్చుకుంటున్నారని సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని దీనిలో అత్యంత తర్ఫీదు పొంది అంతర్జాతీయ శ్రేణి క్రీడాకారులుగా ఎదగాలని శ్రీమతి విజయ పేర్కొన్నారు

మరొక అతిథి డాక్టర్ జంగాల గోపికృష్ణ గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఈ యొక్క క్రీడా వల్ల కంటిచూపు మెరుగుపడుతుందని అదేవిధంగా అవయవాలు చక్కగా కదలటం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో విద్యార్థులు ఉంటారని ఈ క్రీడను ప్రతి తల్లిదండ్రులు కూడా ఆడించాలని తద్వారా విద్యార్థి మానసిక వికాసానికి ఉపయోగపడుతుం దని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ గారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో టేబుల్ టెన్నిస్ అభివృద్ధిలో భాగంగా ఈ సంవత్సరం అద్భుత ఫలితాలు సాధించామని సీఎం టోపీనందు బాలుర బాలికలు విభాగంలో బ్రాంచ్ మెడల్స్ తో క్రీడారంగంలో తమ ఉనికిని చాటుకున్నామని భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇండోర్ స్టేడియం కొరకు ప్రతిపాదన రూపొందిస్తున్నామని టేబుల్ టెన్నిస్ అభివృద్ధి కొరకు జిల్లా క్రీడా అధికారి మరియు







అధికారులతో సమన్వయ చేసుకుని అద్భుతమైన క్రీడాకాలని తీసుకొస్తామని తెలిపారు

కార్యక్రమంలో జిల్లా టేబుల్ టెన్నిస్ కార్యదర్శి సాంబమూర్తి ఉపాధ్యక్షులు అనుమల శృతి పిట్టల కామేశ్వరి సందీప్ జాయింట్ సెక్రటరీ జోజి చాకో, షేక్ మజార్ కోశాధికారి పరిటాల చలపతి, రవికుమార్, ఇలప్రోలు లాలయ్య గద్దల రామారావు ఆనెం రాజేష్, రెడ్డి సాయి శివ, గౌరిశెట్టి భవ్య, శ్రీమతి చైతన్య, ఓలేటి శ్రీరామ్ అంకిత్ లు పాల్గొన్నారు. విజేతలుగా సీనియర్స్ విభాగము నందు విజేతలుగా ఆనం ఉజ్వల్, పిట్టల మోహిత్ కృష్ణ, షేక్ పైజాల్ అహ్మద్ పరిటాల జ్వలిత్ గౌరిశెట్టి చార్విక్ జూనియర్ బాలుర విభాగము నందు విజేతలుగా ఆనెం యశ్వంత్ ధనుష్ అభిరామ్ సాయి వర్షిత్ జె. చరణ్ సబ్ జూనియర్ బాలుర విభాగం నందు విజేతలుగా వివిఎస్ అఖిల్ జంగాల గౌరవ్ అనుమోలు శ్రీయాన్ రోషన్ సీనియర్ బాలికల విభాగం నందు విజేతలుగా గద్దల సిరి పర్ష వంశిక బొంతు సాయి శివాని సిహెచ్ శరణ్య జే హర్షిత జూనియర్ బాలికల విభాగం నందు విజేతలుగా బాలసాని లక్ష్మీ హార్విక ఆరాధ్య బాలసాని తన్మైశ్రీ రక్ష సబ్ జూనియర్ బాలికలు భాగం నందు విజేతలుగా వై మేధా సంహిత తారని రెడ్డి నిత్య, పాన్య, ఆరాధ్య లు నిలిచారు.

# ఖమ్మం మార్కెట్ పాలకమండలికి ఘన సన్మానం...





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎర్రగడ్ల హనుమంతరావు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, మరియు డైరెక్టర్లను ఖమ్మం జిల్లా కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారస్తుడు సంఘం అధ్యక్షులు తోట రామారావు మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షులు గోపి శెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శి గోళ్ళఅవినాష్, కోశాధికారి జక్కుల రామకృష్ణ, వైస్ చైర్మన్ నల్లగట్ల వెంకటేశ్వర్లు, పత్తి రవి కుమార్, నాళ్ళ సతీష్, కార్యవర్గ సభ్యులు వెంపటి వెంకన్న, మునగాల వెంకన్న, ఆర్. రాజేంద్ర, నరసింహారావు గిరి బి. రామకృష్ణ. నగేష్ సిహెచ్. వీరభద్రం బాలచందర్, తోట వీరభద్ర%శీ% ,జి రాజేంద్ర. తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మంచుకొండ ఎత్తిపోతల పథకం పరిశీలించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా గ్రామం వద్ద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి, స్థానిక రైతులతో మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రైతులు సహకారం ఇచ్చి పైప్ లైన్ వేయడానికి ఎంత త్వరగా ముందుకు వస్తే రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత తో పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన జి. మౌనిక తనకు సొంత ఇండ్లు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.



కొణిజెర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన కుర్రా వీరభద్రం, సర్వేనెంబర్ 298/అ లో ఎకరం భూమి తన భార్య పేరు మీద రికార్డులలో నమోదయిందని, డిసెంబర్ 12, 2016న తన భార్య చనిపోయిందని, ఆ భూమి తన పేరుపై నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆ భూమిని ఇతరుల పేరిట మార్పిడి చేసి పట్టా పుస్తకం జారీ చేశారని, దీనిపై విచారణ జరిపి తప్పుడు పట్టాను రద్దుచేసి తన పేరు మీద పట్టా జారీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ వెంటనే విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన శీలం నరేందర్ రెడ్డి తమ గ్రామంలో గృహ నివాసాల మధ్య మొబైల్ టవర్ ఉందని, దీనిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల పంచాయతీ అధికారికి రాస్తూ ఈ అంశంపై గ్రామసభ నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన షేక్ సాదిక్ పాషా తాను గతంలో ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించానని, తనకు గత డిసెంబర్ నెలలో మంత్రి పర్యటన సందర్భంగా గ్రామంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అధికారులకు ఆదేశించారని, తనకు ఇప్పటివరకు ఇండ్లు కేటాయించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.